


సోమవారం 25 మే 2026 పేజీలు : 8

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయము

**రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుంది**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ,రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభు త్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.






## పెంచిన డీజిల్ పెట్రోల్ రేట్లు వెంటనే తగ్గించాలి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లూరి సంజీవ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన

ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం

# కొత్తకాపు లక్ష్మారెడ్డి కృసి తో బొగ్గు గని పెన్షనర్లకు భారీ ఊరట

## ఎఫ్‌పీఎస్--1971 సభ్యులందరికీ కనీస పెన్షన్ వెయ్యి అమలు

## వితంతువులకు 24 నెలల ఎరియర్స్‌తో ప్రయోజనం

## సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బి.ఎం.ఎస్.) నాయకులు

**మంచిర్యాల, 24, మే (ప్రజా జ్యోతి):** బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నిరంతర కృషి ఫలితంగా బొగ్గు గని పెన్షనర్లకు భారీ ఊరట లభించిందని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బి.ఎం.ఎస్.) నాయకులు పులి రాజారెడ్డి, మండ రమాకాంత్ తెలిపారు. ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్--1971 (ఎఫ్‌పీఎస్--1971) కింద ఉన్న సభ్యులందరికీ కనీస పెన్షన్ వెయ్యి అమలు చేయడంతో పాటు, వితంతువులకు 24 నెలల ఎరియర్స్ చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. బొగ్గు గనులలో సేవలందించి పదవీ విరమణ పొందిన లేదా స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్న కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు పెన్షన్ విషయంలో చాలా కాలంగా అన్యాయం ఎదుర్కొంటున్నారన్నారు. ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్--1971 కింద అనేక మంది పెన్షనర్లు కనీస పెన్షన్ వెయ్యి పొందుతున్నప్పటికీ, కొంతమంది వీఆర్ఎస్ ఉద్యోగులు మరియు వితంతు పెన్షనర్లకు మాత్రం ఈ కనీస పెన్షన్ వర్తించక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్య బొగ్గు గనుల పర్యటనల సందర్భంగా పెన్షనర్ల ద్వారా కొత్తకాపు లక్ష్మారెడ్డి దృష్టికి రావడంతో, ఆయన దీనిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి కృషి చేశారని గత సంవత్సరం నిర్వహించిన జాతీయ పెన్షనర్స్ సమావేశంలో ఈ సమస్యను ప్రతిపాదించి ఆమోదింపజేయడంతో పాటు, అనంతరం జరిగిన బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశాల్లో కూడా పదేపదే ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కొత్తకాపు లక్ష్మారెడ్డి పట్టుదలతో చేసిన కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.ఆర్ 370(ఈ), 15, మే 2026 ద్వారా ఎఫ్‌పీఎస్ --1971 సభ్యులందరికీ కనీస పెన్షన్ 1,000 చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో బొగ్గు గనులలో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికుల వితంతువులు సహా అర్హులైన కుటుంబాలకు 8,మార్చి 2024 నుంచి కనీస పెన్షన్ వర్తించనుండగా, గత 24 నెలల బకాయిలు కూడా చెల్లించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వేలాది పెన్షనర్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగనుందన్నారు. వితంతు పెన్షన్‌దారులకు న్యాయం జరిగేలా అహర్నిశలు శ్రమించి ఈ చారిత్రాత్మక నిర్ణయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి గారికి సింగరేణి పెన్షనర్లు, వితంతు పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బి.ఎం.ఎస్. నాయకులు పులి రాజారెడ్డి (అడ్వైజర్), మండ రమాకాంత్ (ప్రధాన కార్యదర్శి) తెలిపారు.



# రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ ఇవ్వాలి

## సింగరేణి సీఐటీయూ నేత అల్లి రాజేందర్

**మంచిర్యాల, 24, మే (ప్రజా జ్యోతి):**రక్తదానం చేసి ప్రాణాలు కాపాడే కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం తగదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ అన్నారు. అనుకోని ప్రమాదాల్లో గాయపడిన వారికి, గర్భిణీలకు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి, అలాగే తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తదానం చేసి మానవతా దృక్పథంతో ముందుకు వస్తున్న కార్మికులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా ఒకరోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని జి.ఓ.ఎం.ఎస్. నెం. 13020/1/2017 ద్వారా సూచించిందని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం కూడా సి.ఆర్.పి/పర్/ఐ.ఆర్/డబ్ల్యు/642/10వ వేజ్/12 తేదీ 05-01-2022 సర్క్యులర్ ద్వారా రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ ఇవ్వాలని స్పష్టం చేసిందన్నారు.సింగరేణిలో గతంలో అన్ని ఏరియాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో పాల్గొన్న కార్మికులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేసినప్పటికీ, ప్రస్తుతం ఆర్కే న్యూటెక్ గనిలో మాత్రమే అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ స్పెషల్ లీవ్ పరిగణించకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గని యాజమాన్యం



పునరాలోచించి రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ మంజూరు చేసి, మరింత మంది ప్రాణదాతలుగా ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అల్లి రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## మంచిర్యాల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన నాయకులకు ఘన సన్మానం



**మంచిర్యాల, 24, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సెంట్రింగ్ అండ్ రాడ్ బెండింగ్ సంఘం ఎన్నికలను ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నాయకులకు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి నూతనంగా ఎన్నికైన సంఘ నాయకులను శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పని చేయాలని, భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘం ముందుండాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రత, ప్రభుత్వ పథకాల అమలు విషయంలో సంఘ నాయకత్వం కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. నూతన కమిటీ నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత వల్ల కళ్ళు తిరిగి రోడ్డు పై పడి తలకు గాయాలు

### చికిత్స పొందుతూ మృతి



**జన్నారం,మే24(ప్రజాజ్యోతి)**ఎండ తీవ్రత వల్ల కళ్ళు తిరిగి రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయలై చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న జన్నారం మండల ఆర్.ఐ భాను చందర్ మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరిశీలించారని తెలిపారు. ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం మతిస్థిమితం లేని వ్యక్తి పొనకల్ బ్రిడ్జ్ నుండి బస్టాండ్ వైపు నడుచుకుంటూ వస్తుండగా ఎండ తీవ్రత వలన కళ్ళు తిరిగి రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి.జన్నారం గ్రామానికి చెందిన షేక్ సోయల్ మరియు అతని స్నేహితుడు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ జన్నారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుండి మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి వయస్సు అందాజా 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని, చామన చాయ రంగు, నీలిరంగు జీన్స్ ప్యాంటు, గోధుమ తెలుపు రంగు షర్టు ధరించి ఉన్నాడని, ఇట్టి వ్యక్తి ఆచూకీ తెలిసినవారు జన్నారం పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరిన జైనథ్ మార్కెట్ డైరెక్టర్ బాస సంతోష్





**అదిలాబాద్ టౌన్, మే 24( ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ పార్టీలో వెనుకబడిన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు సరైన గుర్తింపు మరియు ప్రాధాన్యత దక్కడం లేదంటూ అదిలాబాద్ జిల్లా జైనథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాస సంతోష్ సంచలన నిర్ణయం తీసుకు న్నారు. తన పదవికి రాజీనామా చేసి, అధికార పార్టీ నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న గారి సమక్షంలో హైదరాబాద్ లో పార్టీలో చేరి పార్టీ వ్యవస్థాపకులు మల్లన్న గారి చేత కండువా కప్పుకున్నారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఈ సందర్భంగా బాస సంతోష్ మాట్లాడుతూ బీసీ అంటే కేవలం ఒక వర్గం మాత్రమే కాదు,రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ పరిధిలోకి బీసీలతో పాటు ఎస్సీ , ఎస్టీ వర్గాలు కూడా వస్తాయి. కానీ నేటి పాలకులు ఈ వర్గాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేస్తున్నారు. ఆత్మగౌరవం లేని చోట పదవులు ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అందుకే వెనుకబడిన, అణగారిన వర్గాల గొంతుకగా మారిన తీన్మార్ మల్లన్న గారి ఆశయాలకు ఆకర్షితుడినై ఈ నిర్ణయం తీసుకున్నాను" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం ఇకపై జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తానని, త్వరలోనే జైనథ్ మండలంలో భారీ ఎత్తున చేరికల (జాయినింగ్) కార్యక్రమం ఉండబోతుందని ప్రకటించారు. అలాగే తొందరలో మార్పు కోసం యువత పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారనీ రాబోయే రోజుల్లో జైనథ్ గడ్డపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఎగరడం ఖాయం," అని బాస సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. అదిలాబాద్ జిల్లా నుండి పలువురు తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరడం అభినందనమని, పార్టీ కోసం కష్టపడుతున్న స్థానిక జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్ ను పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న అభినందించారు.

## ఏఐయుకేఎస్ జాతీయ కమిటీ సభ్యులు నంది రామయ్యను కలిసి సన్మానించిన వంజరి సంఘ జిల్లా అధ్యక్షులు బొమ్మల శంకర్



**ఖానాపూర్ మే 24( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ కుచెందిన కమ్యూనిస్టు యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ఏఐయుకేఎస్ జాతీయ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా నంది రామయ్యను వంజరి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొమ్మెల శంకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నంది రామయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నంది రామయ్య సామాజిక, ఉద్యమ రంగాల్లో చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు నూనె నర్సింగ్ రావు, రాపెల్లి అభిషేక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపీఎస్-1998 పెన్షన్ సవరణపై ఐక్య పోరాటానికి పిలుపు

### కోల్ పెన్షనర్ల సమస్యలపై యునైటెడ్ ఫోరమ్ ఏర్పాటు అవసరం

### ఎస్. క్యూ. జమా, ఐఎన్ఎంఎఫ్(ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్, మాజీ ఎమ్మెల్సీ




**మంచిర్యాల ,24, మే (ప్రజాజ్యోతి):** సీఎంపీఎస్-1998 కింద కోల్ పెన్షన్ సవరణ అంశంపై దేశవ్యాప్తంగా ఉన్న కోల్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని పెన్షనర్ల సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని ఐఎన్ఎంఎఫ్(ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. క్యూ. జమా పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) కన్వీనర్ పి. కె. సింగ్ రాథోర్ కు లేఖ రాశారు. సీఎంపీఎస్-1998 కింద పెన్షన్ సవరణకు సంబంధించి మాజీ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, అనుబంధ సంస్థల సీఎండీలు, డైరెక్టర్లు కలిసి 23 మార్చి 2026న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కు వినతిపత్రం సమర్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అలాగే 30 మార్చి 2026న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏఐసీపీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పెన్షన్ సవరణ, డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) చేర్పు, ప్రతి మూడు సంవత్సరాలకు పెన్షన్ పునర్విమర్శ, పెన్షన్ కార్పస్ పెంపు, కనీస పెన్షన్ అమలు వంటి ప్రధాన డిమాండ్లు ప్రభుత్వానికి వినిపించారని తెలిపారు. సీఎంపీఎఫ్‌ఓ ధన్‌బాద్ కార్యాలయం 09 ఏప్రిల్ 2026న ప్రధాన మంత్రి కార్యాలయానికి సమర్పించిన నోట్‌ను పరిశీలించినప్పుడు, కోల్ పెన్షనర్ల సమస్యలను అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో ఏఐసీపీఏ కూడా 17 ఏప్రిల్ 2026న పీఎంఓకు సమగ్ర సమాధానం పంపినట్లు తెలిపారు .జాతీయీకరణకు ముందు నుండి బొగ్గు పరిశ్రమలో కార్మికోద్యమ కార్యకర్తగా ఉన్న తన అనుభవం ఆధారంగా, కోల్ పెన్షనర్ల ఆకాంక్షలు, సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఎస్. క్యూ. జమా తెలిపారు. కోల్ మంత్రిత్వ శాఖలో వరుసగా వచ్చిన బొగ్గు కార్యదర్శులు, సీఎంపీఎఫ్ బోర్డు ట్రస్టీల నిర్లక్ష్యం వల్లే పెన్షన్ సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపించారు. 2017 నుండి ఐఎన్ఎంఎఫ్ (ఐఎన్‌టీయూసీ) పై చట్టవిరుద్ధ ఆంక్షలు కొనసాగుతున్నాయన్నారు. పెన్షన్ కార్పస్ బలోపేతానికి బొగ్గు డిస్పాచ్‌పై "వెల్ఫేర్ కాంపోనెంట్" పేరిట అదనపు సెస్ విధించాలని ఐఎన్ఎంఎఫ్(ఐఎన్‌టీయూసీ) డిమాండ్ చేస్తోందన్నారు. ప్రస్తుతం సీఐఎల్‌లో ఉత్పత్తి అయ్యే ప్రతి టన్ను బొగ్గుపై రూ. 20 వరకు లెవీని పెన్షన్ ఫండ్‌కు మళ్లిస్తున్నప్పటికీ, పెన్షనర్లకు సరైన న్యాయం జరగడం లేదన్నారు. రక్షణ దళాల "వన్ ర్యాంక్ వన్ పెన్షన్" తరహాలో కోల్ పెన్షనర్లకు కూడా ఒకే ర్యాంక్‌కు ప్రస్తుత వేతనంలో 50 శాతం పెన్షన్ కల్పించాలని ఐఎన్ఎంఎఫ్ (ఐఎన్‌టీయూసీ) డిమాండ్ చేస్తోందన్నారు. ఈ ప్రతిపాదనకు అప్పటి సీఐఎల్ ఛైర్మన్ పార్థ భట్టాచార్య కూడా 2011లో మద్దతు తెలిపి కేంద్రానికి సిఫార్సు చేశారని గుర్తుచేశారు. "ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీస్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్" (ఎఫ్‌సీఐఆర్‌ఈఏ) ఆధ్వర్యంలో ఢిల్లీ హైకోర్టులో సీఎంపీఎస్-1998 అంశంపై దాఖలైన వ్యాజ్యం పురోగతిలో ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పెన్షనర్ల సంఘాలు తమ తమ స్థాయిలో పోరాటాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు.ఈ నేపథ్యంలో అన్ని పెన్షనర్ల సంఘాలు, ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లు కలిసి "కోల్ పెన్షనర్స్ కాన్ఫరెన్స్" నిర్వహించి, సీఎంపీఎస్-1998 సమస్యపై ఒక యునైటెడ్ ఫోరమ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎస్. క్యూ. జమా పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ శ్రేణుల సందడిలో మహేష్ కుమార్ గౌడ్ బర్త్‌డే సెలబ్రేషన్స్

### పార్టీ బలోపేతానికి మహేష్ కుమార్ గౌడ్ సేవలు అమూల్యం: సుగుణక్క



**ఆసిఫాబాద్ మే 24 ప్రజా జ్యోతి** బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కార్యక్రమానికి ఆత్రం సుగుణక్క హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు కూడా సుగుణక్కకు కేక్ తినిపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకుడని అన్నారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఇరుకుల మంగ, ఆత్మ చైర్మన్ సత్తన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు కట్కూర్ భీమ్‌రావ్, ప్రధాన కార్యదర్శి గాదెవేణి మల్లేష్, కార్యదర్శి ఆత్రం భీమ్‌రావ్, సుధాకర్, కౌన్సిలర్ వినోద్, సర్పంచ్‌లు కుంరం వందన, వెడ్మ నీలా, టేకం గంగారాం, రాజన్న, సతీష్ బాబు, చరణ్, సుస్మా, కత్లే నీలా, టేకం ఈశ్వరి, మాజీ ఎంపీటీసీలు సిడాం తిరుపతి, శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎలగల సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు షేక్ కాలీం, శివరాం నాయక్, మర్రి బాలు, ఇల్లూరి రాము, గుర్నూలే రవి, కుంరం వెంకటేష్, టేకం కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయము

## రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుంది

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





**మంచిర్యాల ,24, మే (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ,రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని, ఈ నెల చివరి కల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్‌లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని , గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్-గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగిలి రికార్డ్ అసిస్టెంట్ మృతి



**జన్నారం,మే24(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం బాదంపెల్లి గ్రామానికి చెందిన దాది నరేష్ (34 )వడదెబ్బ తగిలి మృతి చెందా డు.దండెపెల్లి తహశీల్దార్ కార్యాలయం లో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ కు శనివా రం వడదెబ్బ తగలడంతో కుటుంబ సభ్యులు ఆయనను మంచి ర్యాల ఆస్పత్రికి తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య లావణ్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



**నేరడిగొండ, మే 24** ప్రజాజ్యోతి నేరడిగొండ మండల పరిధిలోని వాగ్ధారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వెంకటాపూర్, వాగ్ధారి గ్రామాల్లో ఆదివారం 'జన్ భాగీదారి' పిఎం జన్మన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి హెచ్ఈఓ పవార్ రవీందర్, ఎస్‌సీఆర్‌పీ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఎం ఎల్ హెచ్ పి వాణి, ఏఎన్ఎంలు గంగమణి, శ్యామల, ఆశా కార్యకర్తలు ఉయిక వనిత, దుర్పత, అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకల, కవితలతో పాటు స్థానిక గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా పిసిసి చీఫ్ పుట్టిన రోజు వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 24, (ప్రజా జ్యోతి)** డిసిసి అధ్యక్షుడు డా నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహేష్ కుమార్ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు, మహేష్ కుమార్ గౌడ్ కి ఆభగవంతుడు ఆయురారోగ్యాలు అంది యాలని, ఆయన జీవితంలో మరిన్ని విజయాలు అందుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీ వరెడ్డి, జి ల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిమ్మ దీపక్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారికి అభిషేక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు గౌలి సంజయ్, బండి దేవదాస్‌చారి, అక్తర్ అలీ, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్,జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ షైక్ ఇమామ్, ఆదిలాబాద్ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్, సేవాదళ్ అఫ్సర్, రేఖ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునికి ఘన సన్మానం



**సోనాల, మే 24 ( ప్రజాజ్యోతి ) :** నూతనంగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించ బడ్డ కుర్మే మహేందర్ ను సోనాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి. సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షులు వినోద్ చౌహాన్, మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కొరకు దళిత సంక్షేమ శాఖ ద్వారా సబ్సిడీ రుణాలు తోపాటు, రాష్ట్రవ్యాప్తంగా దళిత నాయకులను ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాల్లో కార్యకర్త నుంచి రాష్ట్ర మంత్రివర్గం వరకు గుర్తింపును కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్ పాల్గొన్నారు..

# నేరడిగొండ అడవుల్లో పులి కలకలం

-వదుర్--బుద్దిగొండ రహదారిపై ప్రత్యక్షం.. అప్రమత్తమైన అటవీ శాఖ

**నేరడిగొండ మే 24 ప్రజాజ్యోతి:** నేరడిగొండ మండల పరిధిలో పులి సంచారం స్థానిక గ్రామాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆదివారం తెల్లవారుజామున వదుర్ గ్రామం నుంచి బుద్దిగొండకు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ పులి ప్రత్యక్షమైంది. వాహనాల లైట్ల వెలుతురులో రహదారిపై నిలబడి ఉన్న పులి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటన ఆదివారం ఉదయం సుమారు 1.03 గంటల సమయంలో జరిగినట్లు సమాచారం.రంగంలోకి దిగిన అటవీ శాఖ.. పాదముద్రల సేకరణపులి సంచారం సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నేరడిగొండ అటవీ శాఖ సిబ్బంది మొండిగుట్ట పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి కదలికలపై స్పష్టత కోసం అక్కడ లభ్యమైన పాదముద్రలను (పగ్‌మార్క్స్) సేకరిస్తున్నారు

**గ్రామస్తులకు అటవీ శాఖ హెచ్చరికలు సూచనలు:**

ఈ సందర్భంగా నేరడిగొండ రేంజ్ అటవీ అధికారి గణేశ్ గ్రామ ప్రజలకు పలు కీలక సూచనలు జారీ చేశారు.రైతులు, పశువుల కాపరులు ఉదయం 9 గంటల తర్వాత మాత్రమే పొలాలకు వెళ్లాలని, సాయంత్రం 4 గంటలలోపు తిరిగి ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. పొలాలకు ఎవరూ ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా



వెళ్లాలని, పశువులను మేత కోసం అడవి లోపలికి తీసుకెళ్లవద్దని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప అడవి మార్గాలను ఉపయోగించవద్దు. పొలాల్లో ఎక్కడైనా పులి పాదముద్రలు లేదా అనుమానాస్పద ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలి.పులికి హాని తలపెడితే కఠిన చర్యలు: ఎఫ్.ఆర్.ఓ గణేశ్ "పులికి ఎలాంటి హాని కలిగించే చర్యలకు పాల్పడవద్దు. అడవి ప్రాంతాల్లో ఉచ్చులు వేయడం, పంట పొలాల చుట్టూ కరెంట్ వలలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధం. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం పులికి హాని కలిగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.గణేశ్, నేరడిగొండ రేంజ్ అటవీ అధికారి.

# పెంచిన డీజిల్ పెట్రోల్ రేట్లు వెంటనే తగ్గించాలి





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు అల్లూరి సంజీవ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం

**ఆదిలాబాద్ బ్యూరో, మే 24, (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్య తిరేకంగా పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల లో ఎన్నికలు అయిపోగానే పెట్రోల్ డీజిల్ ధర లు పెంచి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరు స్తుంద ని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్ర జా వ్యతిరేక విధానాలను అ వలంబిస్తోందని మాజీ మార్కె ట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి అన్నారు. డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు ఆదివారంఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీ ఆ ర్ చౌక్ వద్ద నిరసన కార్య క్ర మం నిర్వహించారు. మోడీ డౌన్ డౌన్ బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్ర ధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఐదు రాష్ట్ర ఎన్నికల అయిపోయిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ఇప్పటికి మూడు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని ఎన్నికల ముందు ప్రజల కు అబద్ధపు హామీలు ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజల్ని పట్టించుకోక పోవడం బిజెపి పాలసీ అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముడి చమురు ధరలు ఎంత పెరిగినా పెట్రోల్ డీజిల్ ధరలు ప్రజలకు అందుబాటులో ఉం చామని, ఇప్పుడు అంతర్జాతీ య మార్కెట్లో ముడి చమురు ధరలు స్థిరంగా ఉన్న కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారం వేస్తోందని ఆయ న ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 29 లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, తదనంతరం ఆది లాబాద్ మార్కెట్ చైర్మన్ బో రంచ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం ద్వారా నిత్యవసర సరుకులు ధర లు పెరిగి సామాన్యులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, కేంద్రంలోని మోడీ ప్రభు త్వం ఇలాగే మొండి వైఖరి ప్ర దర్శిస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్తారని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కాంగ్రె స్ పార్టీ ఉపాధ్యక్షులు గిమ్మ దీపక్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి అభిషేక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి, గొలి సంజయ్, అక్తర్ అలీ, మాజీ టిటిడి బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ ఇమామ్, యూత్ కాంగ్రెస్ అసెం బ్లీ ప్రెసిడెంట్ షైక్ నహీద్, సేవాదళ్ ఆఫ్సర్, ఆదిలాబాద్ మార్కెట్ డైరెక్టర్ కొరటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొద్ద కాళ్లతో బతుకు పోరాటం

పెన్షన్‌కు నోచని వృద్ధుడి ఆవేదన



**ఆసిఫాబాద్ మే 24 ప్రజా జ్యోతి** బొద్ద కాళ్ల వ్యాధితో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడికి ప్రభుత్వం నుంచి పెన్షన్ రాకపోవడంతో దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నాడు.కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం ఖమన గ్రామానికి చెందిన సేనిగరపు బక్కయ్య బోధ గత కొన్ని సంవత్సరాలుగా బొద్ద కాళ్ల వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి కారణంగా నడవలేక, పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నాడు. వికలాంగ పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని వాపో యాడు.రోజువారీ ఖర్చులకే దిక్కులేక అవస్థలు పడుతున్నానని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. సంబంధిత అధికారులు స్పందించి వికలాంగ ధ్రువీకరణ పత్రం ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు గ్రామస్థులు కోరుతున్నారు.

## వడదెబ్బ కు సిర్పూర్ (టి) మండలం పారిగాం గ్రామానికి చెందిన ఎలుకరి అశోక్ మృతి

ఎస్సై సాగర్ సిర్పూర్ (టి)

**మే 24, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పారిగాం గ్రామానికి చెందిన ఎలుకరి అశోక్ నిన్న వడదెబ్బతో మృతి సిర్పూర్ (టి) ఎస్.ఐ, డి. సాగర్ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని పారిగాం గ్రామానికి చెందిన ఎలుకరి అశోక్ అనే వ్యక్తి నిన్న తీవ్రమైన ఎండలో మధ్యాహ్నం వరకు పొలం పనులు చేసి ఎండలో తిరగడం వల్ల వడదెబ్బ తాకి ఇంటికి వచ్చిన తరువాత వాంతులు చేసుకొని మరణించారని అతని భార్య సోని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాగర్ తెలిపారు.

## కెరమెరి లోని ఎమ్మెల్యే 'కోవ లక్ష్మి ఫౌండేషన్' ఆధ్వర్యంలో అంబలి, చల్లని త్రాగునీరు పంపిణీ కార్యక్రమం

**కెరమెరి మే 24, ప్రజాజ్యోతి**



మండల కేంద్రము లోని వేసవికాలం కాబట్టి తాపంతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోవ లక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భాగంగా ఆసిఫా బాద్, కెరమెరి మండలాల బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కలిసి ఈ రెండు మండలాల పరిధిలో చల్లని త్రాగునీరు మరియు అంబలి పంపిణీ కార్యక్రమా న్ని ప్రారంభించారు. బాటసారులకు, స్థానిక ప్రజలకు అంబలిని, త్రాగునీరును అందజేశారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కెరమెరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

# చినుకు పడితే జలదిబ్బంధం చీకటైతే పాముల భయం



**నేరడిగొండ మే 24 (ప్రజాజ్యోతి):** కుప్టి పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైవేపై ఇరుపక్కలా రోడ్డు ప్రమాదాల నివారణకు అంటూ ప్రస్తుతం అధికారులు కంచె (ఫెన్సింగ్) నిర్మిస్తున్నారు. అయితే, ప్రజలు అటుఇటు దాటడానికి ప్రత్యామ్నాయంగా ఉన్న హైవే బ్రిడ్జి కింద సరైన వసతులు కల్పించకపోవడంతో ప్రయాణికుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ హైవే బ్రిడ్జిని నిర్మించే సమయంలోనే నిబంధనల ప్రకారం కాకుండా, ఇష్టానుసారంగా ఎత్తు చాలా తక్కువగా నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పట్లోనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏడ్చి గగ్గోలు పెట్టినా, హైవేపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నాలు చేసినా అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు రోడ్డుకు ఇరుపక్కలా కంచె వేయడంతో ప్రజలు తప్పనిసరిగా ఈ లో-లెవెల్ బ్రిడ్జి కింద నుంచే వెళ్లాల్సి వస్తోంది.ప్రస్తుతం పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. చిన్నపాటి చినుకు పడితే చాలు బ్రిడ్జి కింద నీరు నిలిచిపోయి రోడ్డు దాటలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి తోడు బ్రిడ్జి కింద ఎలాంటి లైట్ల సౌకర్యం లేకపోవడంతో ఘాడ చీకటి అలుముకుంటోంది. వర్షపు నీరు నిలవడంతో ఎటు వైపు నుండి పాములు, క్రిమికీటకాలు వచ్చి కాటేస్తాయోనని స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.ఈ తీవ్రమైన సమస్యపై కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న తక్షణమే స్పందించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఆమె నేరుగా హైవే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్య తీవ్రతను వివరించారు.

**త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం: సైడ్ ఇంజనీర్ సయ్యద్ రఫీక్ హామీ :**

సర్పంచ్ ఫిర్యాదుపై హైవే సైడ్ ఇంజనీర్ సయ్యద్ రఫీక్ సానుకూలంగా స్పందించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తాము గమనించామని, అతి త్వరలోనే బ్రిడ్జి కింద నీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే చీకటి సమస్యను తొలగించడానికి తక్షణమే ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమస్యను తమ పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి, పూర్తి స్థాయిలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని ఆయన సర్పంచ్‌కు ఫోన్ ద్వారా తెలియజేశారు.

## టీయువి రిజిస్టర్ నెంబర్ 74/2026 తెలంగాణ ఉద్యమ కారుల వేదికలో ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి నిజమైన ఉద్యమ కారులతో కమిటీలు నియమించడం జరిగింది

**తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి గా చిలుకూరి శారద:**

**ఉద్యమకారుల వేదిక రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రహీమున్నీసా బేగం:**

**ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ:**



**మే 24 సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం తెలంగా ణ రాష్ట్రంలో 33 జిల్లాల నుండి నిజమైన ఉద్యమ కారులతో కమిటీలు వేసి మహిళల ను రాష్ట్ర కమిటీ స్థాయిలో ఉద్యమకారుల వేదిక లో వివిధ పదవులు కేటాయించి నియమించ దం జరిగిందని తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ.. సిరిసిల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన చిలుకూరి శారద ను ఉద్యమకారుల వేదిక రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించా మని అన్నారు.అదేవిధంగా హనుమకొండ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రహీమున్నీసా బేగం ను రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్,గా, హనుమకొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన ప్రమీల దేవి కు రాష్ట్ర మహిళ కో కన్వీనర్ గా, ఒగ్గుల .రమాదేవి, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలుగా లక్ష్మీదేవి కు రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా జనగాం ఇన్చార్జిగా రాపాక శ్రీశైలం, హైదరాబాద్ కు చెందిన కే.పరమేష్ ను రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలిగా జి ఉమాదేవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జయకు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మణుగూరు కు చెందిన స్వరూపను భద్రాద్రి కొత్త గూడెం జిల్లా మహిళా జాయింట్ సెక్రటరీగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రయ్య సూర్యాపేటకు చెందిన పేరం సుశీల సూర్యపేట జిల్లా ఇన్చార్జి గా నాగోల్ హైదరాబాద్ కు చెందిన తిరుమల దేవి ని రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కరీంనగర్ కు చెందిన కే సంధ్య,కు రాష్ట్ర మహిళ సెక్రటరీ గా నల్గొండకు చెందిన కొండా లలితకు రాష్ట్ర జాయింట్ సెక్రట రీగా, కరీంనగర్ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు గా,తాళ్లపల్లి వెంకటలక్ష్మి లనుఉద్యమకారుల వేదిక కమిటీలో సముచిత కేటాయించి నియమించ డం జరిగిందని ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ తెలిపారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థు ల సమ్మేళనం



**ఆదిలాబాద్ టౌన్, మే 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్న త పాఠశాల పూర్వ విద్యార్థు ల సమ్మేళనం హౌసింగ్ బోర్డు లో 28 ఏళ్ల తర్వాత ఘనంగా జరిగింది. 1997-98 బ్యాచ్ కి చెందిన డి సెక్షన్ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురు వులను ఘనంగా సన్మానించు కున్నారు. అనంతరం స్కూల్ లో తిరుగుతూ చిన్నప్పటి జ్ఞా పకాలు నెమరువేసుకున్నారు. అంత కలిసి ఆనందంగా సహ పంక్తి భోజనం చేసి సంతోషం గా గడిపారు. శిశు మందిర్ లో చదవడం గర్వకారణంగా ఉం దని, సమాజ సేవతో పాటు ఉత్తమ పౌరులను తయారు చేయడంలో శిశుమందిరాల పాత్ర చాలా గొప్పగా ఉందని పూర్వ విద్యార్థులు కొనియా డారు. కాగా ఈ పూర్వ విద్యా ర్థుల సమ్మేళనానికి లండన్, హైదరాబాద్, కరీంనగర్, ని జామాబాద్ ల నుండి దాదా పు 50మంది పాల్గొన్నారు.

## నేడు సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 24, (ప్రజా జ్యోతి)** నేడు (25 వ తేది) సోమవా రం నుండి ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సన్ ఫ్లవర్ (పొద్దు తిరుగుడు పంట ) కొనుగోలు కేంద్రాలు ప్రారంభమ వుతాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు. ముధోల్ మండల కేంద్రం తో పాటు మండలంలోని బోరి గాం, కుంటాల మండలంలోని లింబా( కె ) గ్రామాల్లో ఈ కేం ద్రాలు ప్రారంభమవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. జొన్న కొనుగోలు కేంద్రా లు కూడా నేడు ప్రారంభించనున్నట్లు చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కొనుగోలు కేంద్రాలు, వాటికి అనుబంధంగా సబ్ సెంటర్లు చేసామన్నారు. లారీల కొరత, గన్ని సంచుల కొరత, పంట నిల్వలకు స్థలం లేక ఇబ్బందు లు ఉన్నప్పటికీ, అన్నిటిని అధిగమించి, ఈసారి ప్రభుత్వ కేంద్రాల ద్వారా పెద్ద మొత్తంలో పంట కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. కొంత జాప్యం జరిగినప్పటికీ, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతుధర పొందాలని చె ప్పారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.సి.ఐ రమణా మూర్తి



**జన్నారం,మే24(ప్రజాజ్యోతి)** మద్యం సేవించి వాహనాలు నడప కూడదని లక్షెటిపేట సి.ఐ రమణమూర్తి తెలిపారు. ఆదివారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సి.ఐ రమణా మూర్తి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,వాహనానికి సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని,పరిమితికి మించి వెళ్లకూడదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదులో భాగస్వామి కావాలి..

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్ :** సభ్యత్వ నమోదులో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సభ్యత్వ నమోదుపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ గ్రామం, ప్రతీ బూత్ స్థాయికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ మండలం, జమ్మికుంట మండలం, కమలాపూర్ మండలం, వీణవంక మండలం, ఇల్లంతకుంట మండలం, హుజూరాబాద్ పట్టణ, జమ్మికుంట పట్టణానికి చెందిన పార్టీ సమన్వయ కమిటీ పాల్గొన్నారు.

## జాఫర్‌ఖాన్‌పేటలో భారీ అగ్నిప్రమాదం.. గ్రామస్తుల అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం

**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పంట పొలాల్లో కొయ్యకాలుకు మంట పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి వరి పొలాలంతా వ్యాపించాయి. సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంవైపు, గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లవైపు భారీ గా మంటలు చెలరేగాయి. దీంతో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అటువైపు ఫైర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. రెండు ఫైర్ ఇంజన్లతో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉండి మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు ట్రాక్టర్ల సహాయంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చుట్టు మట్టి కుప్పలు పోసి మంటలు రాకుండా చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### వర్షాలకంటే ముందే కొనుగోలు పూర్తి చేయాలి:

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 24 ,( ప్రజాజ్యోతి )** జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల పరిస్థితి, ధాన్యం తరలింపు, నిల్వ సామర్థ్యాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడా ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలాల వారీగా వివిధ ఏజెన్సీల ఆధ్వర్యంలో జరుగుతున్న కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంచడంతో పాటు, హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే ఏర్పాట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఏజెన్సీల లారీలతో పాటు ఇతర రవాణా సౌకర్యాలను వినియోగించి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వెల్లడించారు.ధాన్యం నిల్వ కోసం ప్రభుత్వ, ప్రైవేటు గోదాములు, రైస్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, రైతు వేదికలు, అవసరమైన చోట్ల ప్రైవేటు ఫంక్షన్ హాలులను కూడా వినియోగిస్తున్నట్లు వివరించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్క అందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, వ్యవసాయ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు అడ్వకేట్ ఖాజా మొయినుద్దీన్ మరణ అనుమానాస్పద ఘటన అత్యంత బాధాకరం

ప్రాథమిక సమాచారం ప్రకారం లాయర్ మొయినుద్దీన్ ను కారుతో ఢీకొట్టి హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

న్యాయవాది మొయినుద్దీన్ హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి:

లాయర్ లా రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలి, అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్ డిమాండ్:



**మే 24, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది జావీద్ అలీ ఖాన్ పత్రిక ప్రకటనలు తెలిపిన వివరాల ప్రకారం హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఖాజా మొయినుద్దీన్ మరణం అత్యంత బాధాకరం అన్నారు.లాయర్ ఖాజా మొయినుద్దీన్ అనుమానాస్పద మరణ ఘటన. ప్రాథమిక సమాచారం ప్రకారం, హైకోర్టు సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ ను కారుతో ఢీకొట్టి హత్య చేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని న్యాయవాది జావిద్ అలీ ఖాన్ తెలిపారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాలుగా న్యాయ పోరాటంచేశారనిఅన్నారు ఇటువంటి పరిస్థితుల్లో జరిగిన ఈ ఘటనపై పోలీసులు సమగ్రంగా నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి, ఘటన వెనుక ఉన్న వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని లాయర్ జావిద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టరీత్య చర్యలు చేపట్టి న్యాయవాదుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని న్యాయవాది జావిద్ అలీ ఖాన్ తెలిపారు. అనంతరం లాయర్ జావిద్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. న్యాయం కోసం పోరాడిన న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను ఇలా చంపితే భవిష్యత్‌లో వేల మంది ఖాజా మొయినుద్దీన్ లు జన్మిస్తారని అన్నారు. న్యాయం కోసం పోరాటం ఎప్పటికీ ఆగదని అడ్వకేట్ జావీద్ అలీ ఖాన్ అన్నారు.ఖాజా మొయినుద్దీన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.